# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 17 డిసెంబరు, 2024 | పేజీలు : 06


# ప్రజల ఫిర్యాదులకు పరిష్కారం

జిల్లా ఎస్‌పి కిరణ్ ఖరే



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ప్రజల పిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి, చట్ట ప్రకారం పరిష్కారానికి చొరవ చూపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఇవాల్టి ప్రజాదివాస్ కార్యక్రమంలో 16 మంది బాధితులు పిర్యాదు చేయగా, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే తెలియపరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఎస్పి అదేశించారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి కిరణ్ ఖరే ఆదేశించారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జిల్లాలో రెండు రోజుల పాటు జరిగిన గ్రూప్2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మాంటిసొరి, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న గ్రూప్ 2 పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 17 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిజిపిఎస్సి నిబంధనలు మేరకు పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్ అనుమతి లేని కారణంగా నిబంధనలు పాటిస్తూ, కలెక్టర్ పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకురావద్దన్న నియమాన్ని ఆయన పాటించారు. తన సెల్ ఫోన్‌ను వాహనంలోనే వదిలి వెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పర్యవేక్షణ, సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెట్లుకు సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్ష సజావుగా, సక్రమంగ జరిగేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్ష పూర్తి అయ్యే వరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరాటంకంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు అన్ని కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 4 సబ్జెక్ట్ లో గ్రూప్ 2 పరీక్ష ఉంటుందని మొదటి రోజు ఉదయం, సాయంత్రం అలాగే రెండో రోజు ఉదయం సాయంత్రం పరీక్ష నిర్వహస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మాంటి సొరిలో పాటశాలలో 15 రూములు ఏర్పాటు చేశామని 360 మంది అభ్యర్థులు హాజరు కావల్సి ఉండగా 190 మంది హాజర అయ్యారని, 170 మంది గైర్హాజరు అయ్యారని, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో 12 రూములు ఏర్పాటు చేయగా 288 మంది అభ్యర్థులు హాజరు కావల్సి ఉండగా 144 మంది హాజరయ్యారని, 144 మంది గైర్హాజరయ్యారని, అలాగే భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జానియర్ కళాశాలలో 12 రూములు ఏర్పాటు చేయగా 288 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 116 హాజరయ్యారని, 172 మంది గైర్హాజరు అయినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిపిఎస్సి పర్యవేక్షకులు, చీఫ్ సూపరింటెండట్లు, రూట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంపదను పెట్టుబడుదారులకు దోచిపెడుతున్న

# మోడీ ప్రభుత్వం

ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి :** దేశ సంపదను పెట్టుబడుదారులకు దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వామని, వినాశనకర విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు చేయాలని, ప్రజలందరికీ చెందాల్సిన దేశ సంపదను ఆదానీ అంబానీ లాంటి బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతూ కష్టజీవుల హక్కులను కాలరాసే విధానాలకు మోడీ ప్రభుత్వం పాల్పడుతున్నదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈరోజు ఆల్ ఇండియా సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ (ఎఐసిటియు), భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ స్థానిక ఏకశిలా పార్కు నుంచి వరంగల్ కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించి ప్రధాన ద్వారం ఎదుట ధర్నా చేపట్టి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో మెజారిటీ తగ్గించి బిజెపి మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పిన బుద్ధి రాలేదని ఎన్నో పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్స్ గా తీసుకువచ్చి కార్మిక హక్కులను హరిస్తుందన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచకుండా పనిగంటలు మాత్రం పెంచి శ్రమదోపిడిని విస్తృతం చేసిందన్నారు. అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకుండా తాత్సారం చేస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పాలకుల దోపిడి విధానాలను నిరసిస్తూ కార్మిక హక్కుల సాధనకై సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏఐసీటియు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నర్ర ప్రతాప్ మాట్లాడుతూ శ్రమజీవులపై ఎంత మాత్రం ప్రేమ ఉన్న మోడీ ప్రభుత్వం తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి. ఈ కార్యక్రమంలో ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అధ్యక్షుడు మహమ్మద్ మసూక్, ఎంసిపిఐ(యు) జిల్లా నాయకులు మంద రవి కుసుంబ బాబురావు, మహమ్మద్ ఇస్మాయిల్ ,ఐతం నాగేష్, అప్పనపురి నర్సయ్య, నలివెల రవి, గోనె రామచందర్, జెట్టి రాజు, పరిమళ గోవర్ధన్, రాజు, ఈక జమున, రాకేష్ ,పెండ్యాల, మల్లయ్య, జయ, రజిత, అశోక్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి సద్దాంహుస్సేన్



**ప్రజాపక్షం / వేలేరు :** గడచిన పదేల్లకాలంలో పేదలు నివాసగృహాల ఏర్పాటుకు నోచుకున్న దాఖలాలు లేవని వేలేరు గ్రామమాజీ ఉపసర్పంచ్ ఎండి సద్దాంహుస్సేన్ అన్నారు. సోమవారం వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎంఎల్ కడియం శ్రీహరి, వరంగల్ ఎంపి కడియం కావ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు ఎండి సద్దాంహుస్సేన్,జోడుముంతల సంపత్.పిన్నింటి తిరుపతిరెడ్డి,జుర్రు సంపత్ తదితరులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భాం నుండి గ్రామీణ పేదప్రజలు అభివృద్ధికి నోచుకున్న దాఖలాలు లేవని గతంలో మాజీమంత్రి కెటిఆర్ వేలేరు మండలంలో జరిగిన బహిరంగ సభలో మండలానికి త్రాగునీటి కోసం 104 కోట్ల రూపాయలు మంజూరు చేస్తానని చెప్పారు ఆనిధులు ఏమయ్యాయెా తెలియదుకాని కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి వచ్చి అనేకరకాల సంక్షేపథకాలను ప్రవేశపెట్టడమేకాకుండా ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడమే కాకుండా నూతనంగా ఏర్పడిన వేలేరు మండలానికి మండలకార్యాలయాల నిర్మాణం కోసం 1.50 (కోటీ యాభై లక్షలు) రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని అలాగే గ్రామంలో అండర్ డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు స్ట్రీట్‌లైట్ల నిర్మాణాన్ని ఎంఎల్ఏ ద్వారా చేయిస్తామని ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఎవ్వరికి ఏఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని ఎవ్వరైనా డబ్బులు అడిగితే మాదృష్టికి తీసుకు వస్తే స్థానిక ఎంఎల్ఏ కడియం శ్రీహరి దృష్టికి తీసుకెల్లడమే కాకుండా పాలనాధికారుల దృష్టికి తీసుకెల్లి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే ప్రయత్నం చేయిస్తామని తెలిపారు, కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కారం శ్రీనివాస్‌రెడ్డి,తిరుపతిరెడ్డి, సద్దాంహుస్సేన్, యూత్ అధ్యక్షుడు రణధీర్‌రెడ్డి,అక్కల ప్రశాంత్, జోడుముంతల సంపత్, అమర్‌సింగ్, జుర్రు సంపత్, అక్కల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోగుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అప్పయ్య



**ప్రజాపక్షం/ కమలాపూర్:** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య బృందం నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అప్పయ్య హెచ్చరించారు. ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం హన్మకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పల్ పరిసరాలను పరిశీలించారు. ల్యాబ్, ఫార్మసీ, థియేటర్, వార్డు రూమ్, ఓపి లను పరిశీలించారు. అనంతరం భీంపల్లి ఆయుష్ ఆరోగ్య మందిరాన్ని, పరిసరాలను పరిశీలించారు. అనంతరం భీంపల్లి ఆయుష్ ఆరోగ్య మందిరాన్ని పరిసరాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఉప్పల్ ఆయుష్ ఆరోగ్య మందిరం నిర్మాణాన్ని, పరిసరాలను పరిశీలించారు. త్వరితగతిన బిల్డింగ్ నిర్మాణ పనులను కాంట్రాక్టర్ పూర్తి చేసి వైద్యానికి అందుబాటులో కి తీసుకురావాలని సూచించారు. ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో రోగులకు అందిస్తున్న సేవలు, బిపి, షుగర్, క్యాన్సర్ మొదలైన వ్యాధిగ్రస్తుల వివరాలను తెలుసుకున్నారు. రోగులకు వైద్యులు అందుబాటులో ఉంటూ ప్రైవేట్ ఆసుప్రతికి దీటుగా వైద్యం అందేలా చూడాలని అన్నారు.

**ఉప్పల్ వైద్యాధికారి డాక్టర్ పద్మశ్రీ విధుల పట్ల నిర్లక్ష్యంపై ఆగ్రహం....**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రోగులకు మెరుగైనా వైద్యం అందించేలా అనేక సౌకర్యాలు కల్పిస్తూ, మందులు పంపిణీ చేస్తుంటే ఉప్పల్ పిహెచ్సి అధికారి డాక్టర్ పద్మశ్రీ జిల్లా అధికారి అప్పయ్య ఉదయం 10 గంటలకు ఆకస్మికంగా ఆసుపత్రికి తనిఖీకి రావడంతో వైద్యాధికారి పద్మశ్రీ ఉదయం 11 గంటలకు దాటినప్పటికి హాజరు కాకపోవడంతో జిల్లా అధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలన, వైద్యం పట్ల నిర్లక్ష్యం చేస్తే ఎవరిని ఉద్దేశించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పల్ ఎంఎల్హెచ్పి సంయుక్త ఆరోగ్య పర్యవేక్షకురాలు కనక లక్ష్మి, ల్యాబ్ టెక్నిషియన్ శంభు రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రమణ, స్టాఫ్ నర్స్ సరిత, ఇందిరా, రజిత, హెల్త్ అసిస్టెంట్ ప్రభాకర్, ఆశ కార్యకర్తలు, సురేందర్, శివ, భీంపల్లి గుండెడు, ఆయుష్ ఆరోగ్య మందిరాల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్–2 పరీక్షలు

### ఎస్పి కిరణ్ ఖరే ఐపిఎస్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**జిల్లాలో 17 పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా గ్రూప్ 2 పరీక్షలు ముగిశాయని జిల్లా ఎస్పి కిరణ్ ఖరే ఐపిఎస్ తెలిపారు. రెండవ రోజు గ్రూప్–2 పరీక్షల సందర్భంగా జిల్లా ఎస్పి సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తద్వార రెండవ రోజు కూడా పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి అని అన్నారు. ఈ పరీక్ష సజావుగా సాగేందుకు అభ్యర్థులు కూడా సహకరించారని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగేలా అదనపు ఎస్పీ, డిఎస్పిలు సిఐలు, పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో చదివి న 1994–1995 బ్యాచ్ విద్యార్థులు సోమవారం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ను ఏర్పాటు చేసుకున్నారు. విద్యార్థులు అందరూ ఏకమై వారి చిన్ననాటి జ్ఞాపకాలు మెమరేసుకున్నారు. అనంతరం చదువులు చెప్పిన గురువులను శాలువాలతో సన్మానించారు. అనంతరం మిత్రులకు చేయూత అందించారు. చిన్ననాటి స్నేహితురాలు లీలా కు 25వేల రూపాయలు, అస్సన్ కు 5000 రూపాయలనుఅందించారు. ఈ కార్యక్రమంలో మిత్రలు తిరుణహరి శశిధర్, పుప్పాల దీపక్ పటేల్, గిట్ల తిరుపతి, లింగపల్లి చందర్ రావు, ఇమ్మడి సునీల్, రమేష్, అనురాధ,లావణ్య, ఎండి.నజీమా, శ్రీలత, లీలా, ఆకుల సుజాత, విడిదినేని శంకర్, రవి, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గ్రూప్–2 పరీక్షలు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ జనగామ జిల్లాలో సోమవారం ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీస్ గ్రూప్2 పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మికంగా సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం కలెక్టర్ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 5,470 మంది అభ్యర్థులకు గాను సోమవారం ఉదయం పరీక్షకు 2,893 మంది హాజరు కాగా 2,577 మంది గైర్హాజరయ్యారన్నారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 2,891 మంది హాజరవగా 2,579 మంది గైర్హాజరయ్యారన్నారు.

## పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. మండలంలోని కాళేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 160, గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో 72, మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 74, బొమ్మాపూర్ లో 12, అంబట్ పల్లిలో 17తో కలిపి మొత్తంగా 336పరీక్ష ప్యాడ్లను ట్రస్ట్ నిర్వాహకులు,విశ్రాంత ఉపాధ్యాయులు గంగిశెట్టి జగదీశ్వర్ ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. కన్నతల్లి పేరు మీద ట్రస్ట్ ఏర్పా టు చేసి పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసిన ట్రస్ట్ నిర్వాహకులు జగదీశ్వర్‌ను ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

## బెగ్లూర్‌లో మల్లికార్జున స్వామి బోనాల జాతర

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మల్లికార్జున స్వామి ఆశీస్లుతో ప్రజలు సుఖసంతోషాలతో వర్థిల్లాలని యువ నాయకుడు శ్రీనుబాబు అన్నారు. సోమవారం మండలంలోని బెగ్లూర్ గ్రామంలో మల్లికార్జున స్వామి బోనాల జాతరలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు స్వామివారి చిత్రపటాన్ని శ్రీనుబాబకు అందించారు అనంతరం మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో విర్థల్లాలని అన్నారు.స్వామి విరి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. జాతరకు వచ్చిన భక్తులతో మాట్లాడి యోగక్షేమాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు కోట రాజబాబు, కాంగ్రేస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు కట్కం అశోక్,వామన్ రావు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని నిడిగొండ గ్రామశివారు కుర్మగూడెం సమీపంలో టాటా ఏసీ వాహనం ద్వారా తరలిస్తున్న రూ.1.04లక్షల విలువైన 40 క్వింటాళ్ల రేష్ బియ్యంను పోలీసులు సోమవారం సాయంత్రం పట్టుకోవడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం, గొల్లగూడెం మర్రికుంట తండాకు చెందిన టాటా ఎసి వాహనం డ్రైవర్ ధరావత్ హరికిరణ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు అతన్ని విచారించగా అతని వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ వీరయ్య, సురేషలు రేషన్ బియ్యం లోడుతో ఉన్న టాటా ఎసి వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బియ్యం కొనుగోలు చేసి వాహనంలో తీసుకెళ్లమని చెప్పిన భూక్య ఆంజనేయులు మాత్రం పరారీలో ఉన్నాడు. దీనిపై ఎస్ఐ నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సిఎం కప్ జిల్లా స్థాయి పోటీలకు సేయింట్ ఫ్రాన్సిస్ విద్యార్థుల ఎంపిక

**ప్రజాపక్షం / వేలేరు** : ఇటీవలే రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సిఎం కప్ పోటీలలో బాగంగా వేలేరు మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించిన గ్రామీణస్థాయి, మండలస్థాయి క్రీడలను నిర్వహించి జిల్లాస్థాయికి ఎంపిక చేయగా మండలకేంద్రంలోని సేయింట్ ఫ్రాన్సిస్ పాఠశాల విద్యార్థలు అన్వేష్, కౌశిక్, నీతూ, గణేష్, నవ్యశ్రీ, తులసి, రిషిత, సింధులు జిల్లా స్థాయి కబడ్డి, ఖోఖో, అథ్లెటిక్స్ క్రీడలకు ఎంపిక అయినందున ఆపాఠశాల ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ ఆద్వర్యంలో సర్టిఫికెట్లను అందజేసి అభినందనలు తెలియజేశారు కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్,పిఇటి చిట్యాల స్వామి,ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## తెలంగాణ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్‌కు వినతిపత్రం



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** హైధరాబాద్‌లోని హజ్ హౌజ్‌లో తెలంగాణ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్‌ని జనగామ ముస్లీంలతో కలిసి అడ్వకేట్ ఎండి జమాల్ షరీఫ్, అబ్దుల్లా బాబా దర్గా ముతవలీలు సయ్యద్ జహంగీర్, సయ్యద్ ఖుర్రం, అల్లా ఉద్దీన్, ముకారాం పాష ఆయనను శాలువాతో సన్మానించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనగామ సమీపంలో ఉన్న యశ్వంతాపూర్ గ్రామంలోని 168డి, 169 సర్వేనెంబర్స్‌లో ఉన్న వక్ఫ్‌బోర్డ్ ప్లేస్‌కు ముతవలీగా నియమించాలని అల్లా ఉద్దీన్, ముకా రామ్‌లు వక్ఫ్‌బోర్డ్ చైర్మన్‌ను విజ్ఞప్తి చేశారు. చైర్మన్ పరిశీలించి తమకు న్యాయం చేస్తానని తెలిపారన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:**కాంగ్రెస్ ప్రభుత్వం, నిరుపేద ప్రజలకు, ఇందిరమ్మ పథకం ద్వారా, ఇండ్లను నిర్మించేందుకు, లక్ష్యంతో, ఇందిరమ్మ హౌసింగ్ యాప్‌తో, గ్రామాలలో సర్వేకు ఏర్పాటు చేసింది. మండల కేంద్రంలో, అధికారులు మూడు టీములుగా ఏర్పడి, ఇందిరమ్మ సర్వే నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ సురేష్, గ్రామ పంచాయతీ అటెండర్ ఎండి గౌస్ తదితరు పాల్గొన్నారు.

## నేడు వాహనాల వేలం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** మోటార్‌సైకిల్స్, ఆటోరిక్ష గూడ్స్, మ్యాక్సి క్యాబ్స్, మోటార్ క్యాబ్స్, ప్రైవేట్ సర్వీస్ వెహికిల్, కాంట్రాక్ట్ క్యారేజి, తదితర వాహనాలను నేడు అమ్మేందుకు నిర్ణయించడం జరిగిందని కావున వేలంలో పాల్గొనేవారు ధరావత్ సొమ్ము చెల్లించి పాల్గొనాలని జిల్లా రవాణా అధికారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# సర్వశిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

## మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** సమగ్ర శిక్ష ఉద్యోగులగా పనిచేస్తున్న 22వేల కుటుంబాలను ఆదుకోవాలంటే వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య డిమాండ్ చేశారు. తమను రెగ్యులరైజ్ చేయాలనే పలు డిమాండ్లలో గత కొద్ది రోజులుగా కలెక్టరేట్ ముందు సర్వశిక్ష ఉద్యోగులు నిరసనకు దిగారు. సోమవారం తాటికొండ రాజయ్య సందర్శించి సంఘీభావం తెలిపారు. అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలు అమలు చేయడం లేదన్నారు. ఎస్ఎస్ఏలో సుమారు 22 వేల మంది పనిచేస్తున్నారని, వారంతా అనేక మంది విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారన్నారు. వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కేసీఆర్ అనేక మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం జరగిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఎస్ఎస్ఏ ఉద్యోగులను ఎప్పుడో రెగ్యులరైజ్ చేసేవారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని గతంలో మాట ఇచ్చారు, ఇప్పుడు ఎందుకు అమలు చేయడం లేదని మండిపడ్డారు. తాను ఎంతో పేద కుటుంబం నుండి వచ్చానని, విద్యాబుద్దులు నేరుక్చొని డాక్టర్‌గా సేవలు అందించడంతో పాటు సమాజ సేవ కోసం రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులకు బిఆర్ఎస్ అండగా ఉంటుందని, తాను కేటీఆర్‌తో మాట్లాడి ప్రభుత్వాన్ని నిలదీయాలని చెబుతామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా ఎస్ఎస్ఏ ఉద్యోగులను గుర్తించి వారికి స్కేల్ ప్రకటించడంతో పాటు రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జెఎసి జిల్లా అధ్యోక్షులు తాడూరి రమేష్, ప్రధాన కార్యదర్శి దయాకర్‌గౌడ్, కోశాధికారి గోలి రవీందర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు శ్రీలత, నాయకులు ఎండబట్ల శ్రీనివాస్, అన్నపూర్ణ, రాణి, సుకన్న, రజిత, సునిత, జ్ఞానసందరం, రామచందర్, రాజు, గిరి పాల్గొన్నారు.

## కార్యాలయ ఆవరణలో పరిశుభ్రతను పాటించాలి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** విద్యుత్ కార్యాలయ ఆవరణలో పరిశుభ్రతను పాటించాలని ఘనపూర్ ఎన్‌పిడిసిఎల్ డిఇ వై రాంబాబు అన్నారు. సోమవారం ఘనపూర్ పట్టణ కేంద్రంలోని 132/33 కేవీ విద్యుత్ ఉపకేంద్రం, విద్యుత్ నియంత్రికల మరమ్మత్తు కేంద్రాలలో డీఈ రాంబాబు ప్రత్యేకంగా పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సరిపడా విద్యుత్ సిబ్బంది లేకున్నా ఉన్న సిబ్బందితోనే వినియోగదారుల సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. విద్యుత్ వినియోగదారులు గృహ, వాణిజ్య, బోరు బావులకు సంబంధించిన విద్యుత్ సరఫరా వినియోగ ఛార్జీలను బాకాయిలు లేకుండ ఎప్పటికపుడు చెల్లించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ ఆపరేషన్ ఏడీఈ (ఇంచార్జి) జి లక్ష్మి నారాయణ, ఘనపూర్ టౌన్ ఏఈ పి శంకర్, సబ్ ఇంజనీర్ బి హరిత,ఫోర్మెన్‌వై రాజేందర్, లైన్మెన్ వి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సుభిక్షంగా, సుఖ శాంతులతో ఉండాలి

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని మంథని మాజీ ఎంఎల్ఏ పుట్ట మధు అన్నారు.సోమవారం మండలంలోని బెగ్లూర్ గ్రామంలో మల్లికార్జున స్వామి బోనాల జాతరలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారికి బోనం సమర్పించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి చిత్రపటాన్ని అందించి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పెల్లప్పుడూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని అన్నారు.స్వామి వారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకుడు జక్కు రాకేష్,నాయకులు పెండ్యాల మనోహర్,మహిళా నాయకురాలు గీతాబాయి, మాజీ సర్పంచ్ నాగుల లక్ష్మా రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవాదుల కాల్వను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని అశ్వరావుపల్లి రిజర్వాయర్ ద్వారా లింగాలఘణపురం, రఘునాథపల్లి మండలాల్లోని పంట పొలాలకు అవసరమైన ప్రతి ఎకరాకు సాగునీరు అందించే దేవాదుల కెనాల్ కాలువను స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశానుసారం సోమవారం జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి అశ్వరావుపల్లి దేవాదుల కాల్వను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా చేసుకుని, రైతు పండించే ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు దేవాదుల కాలువ ద్వారా పంట పొలాలకు సాగునీటిని అందించేందుకు అహర్నిశలు పనిచేస్తుందన్నారు. దేవాదుల కాలువను సందర్శించిన వారిలో వరంగల్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోనాసి క్రాంతి కుమార్, కంచనపల్లి పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్ జి, జిల్లా నాయకులు మేకల నరేందర్, గాదె మహేందర్‌రెడ్డి, నామాల బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సుల్తాన్ దేవేందర్‌రెడ్డి, నాయకులు తాటికొండ వెంకటేష్ యాదవ్, లోనె శ్రవణ్, రంగు రాజు, చెంచు రమేష్, తదితరులున్నారు.

## అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన భూములపై న్యాయ విచారణ జరిపించండి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** పలిమెల శివారులోని పలు సర్వేలలో గల భూములను అక్రమంగా సిమెంట్ ఫ్యాక్టరీకి రిజిస్ట్రేషన్ చేసిన భూములపై న్యాయ విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని పలిమెల మండల కాంగ్రేస్ యువజన నాయకుడు రాజెందర్ ఆధ్వర్యంలో రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ కారాయలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతి పత్రాన్ని అందించారు.గత 50 సంవత్సరాలుగా అన్ని హక్కులు కలిగి కాస్తులో ఉంటూ జీవనం సాగిస్తున్నామని,తమకు తెలియకుండా కొందరు అక్రమంగా 102 ఎకరాల భూమిని దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీకి రిజిస్ట్రేషన్ చేసారని,రెవెన్యూ సిబ్బందితో కుమ్మక్కైన కొందరు రెవెన్యూ కార్యాలయంలో కాకుండా వేరే ప్రాంతంలో రిజిస్ట్రేషన్ కానిచ్చారని తెలిపారు.50 సంవత్సరాలుగా కాస్తులో ఉన్న తమ భూములను అక్రమంగా సిమెంట్ ఫ్యాక్టరీకి రిజిస్ట్రేషన్ చేసిన రభూములపై న్యాయ విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని వినతిపత్రంలో కోరినట్లు వివరించారు

## నృత్య ప్రదర్శనలో వరంగల్ బాలికల ప్రతిభ



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** అభినయ నృత్య భారతి, 29వ జాతీయ నృత్యోత్సవాలు, నృత్య పోటీలు ఈ నెల 13, 14, 15 తేదీలలో ఏలూరు లో నిర్వహించారు.ఇందులో 10 రాష్ట్రాలకు చెందిన యువనర్తకులు, ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన 350 పైగా చిన్నారులు తమ ప్రతిభను ప్రదర్శించారు.హన్మకొండ కు చెందిన ప్రముఖ గురువు బొంపెల్లి సుదీర్ రావు శిష్యురాలైన ప్రధాన మంత్రి రాష్ట్రీయ. బాల పురస్కార్ 2024 అవార్డు గ్రహీత పెండ్యాల లక్ష్మీ ప్రియ నృత్యకేమది బెస్ట్ యూత్ క్రాసికల్ డాన్సర్ 2024 అవార్డును అందుకుంది. అలాగే తన నృత్య ప్రదర్శనలో అందరు ప్రముఖలచే ప్రశంసలు పొందింది.అలాగే సుధర్ రావు మరొక శిష్యురాలు ఆరో తరగతి చదువుతున్న చిన్నారి జక్కా ఆరాధ రెడ్డి జూనియర్ విభాగంలో 6 నుండి 10వ తరగతి వారికి నిర్వహించిన నృత్య పోటీలో చిన్నదైనప్పటికి 100 మందిలో ప్రథమ బహుమతి సాదించింది.ఈ సందర్భంగా చిన్నారులను ప్రముఖ గురువు బొంపెల్లి సుదీర్ రావుతో పాటు పలువురు అభినందించారు.

## కెఎంసిలో పూర్వ వైద్య విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** కాకతీయ వైద్య కళాశాలలో 1974 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులందరూ 50 ఏళ్ల తరువాత కలుసుకున్నారు. కళాశాల క్యాంపస్‌లోని ఎన్ఆర్ఐ హాలులో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. వరంగల్‌తోపాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా ఈ అపూర్వ సమ్మేళనానికి హాజరయ్యారు. అమెరియా, ఆస్ట్రేలియా, అహ్మదాబాద్, కేరళ తదితర ప్రాంతాల నుంచి తరలివచ్చారు. 50 ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు పరస్పరం ఆప్యాయతతో ఆలింగనం చేసుకున్నారు. అలనాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు. గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో 44 మంది కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న పూర్వ విద్యార్థులు డాక్టర్ పోల నటరాజ్, డాక్టర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ రవీంద్ర, డాక్టర్ ప్రదీప్ రెడ్డి ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావటానికి కృషి చేశారు. ఈ సమ్మేళనంలో నాటి గురువులు డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ శేఖర్‌రెడ్డి, డాక్టర్ బుచ్చిరెడ్డి, డాక్టర్ క్రాంతిరావు, డాక్టర్ దామోదర్ కౌశికర్, డాక్టర్ శశికుమార్, డాక్టర్ ఏకనాదం తదితరులను ఘనంగా సత్కరించి శాలువాలు కప్పి మెమెంటోలు అందచేశారు.

## ప్రముఖ వైద్యుడు డాక్టర్ సనత్‌కు అభినందనలు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హైదరాబాద్ లో జరిగిన గంగపుత్ర వైద్యుల రాష్ట స్థాయి సదస్సులో తెలంగాణ రాష్ట గంగపుత్ర డాక్టర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన హనుమకొండకు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ తుంగతుర్తి సనత్ గంగపుత్రను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందచేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి నూతనంగా ఎన్నికైన డాక్టర్ల రాష్ట కార్యవర్గానికి అభినందలు తెలుపారు. అనంతరం తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా మాట్లాడుతూ వైద్య విద్యలో ప్రతిభ కలిగిన నిరుపేద గంగపుత్ర విద్యార్థుల విద్య, వికాసమునకు కృషి చేస్తూ నిరుపేద గంగపుత్ర వయోవృద్దులకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ గంగపుత్రుల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు.

## ఎడపల్లి పాఠశాలలో సమస్యలను పరిష్కరించండి

**ప్రజాపక్షం/మాహాదేవపూర్:** మండలంలోని ఎడపల్లి ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలను పరిశ్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి బాల్నె ప్రకాష్ బాబుకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ ఎడపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 29 మంది విద్యార్థులకు ఒక్కరే ఉపాధ్యాయుడు ఉన్నాడని దీంతో విద్యార్థులకు సరైన విద్య అందడం లేదని అన్నారు.పాఠవాలలో ముగ్గురు ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా ఇద్దరు మాత్రమేవిద్యా బోధన చేస్తున్నారని ప్రస్తుతం ఒక్కరే ఉపాధ్యాయుడు ఉన్నారని ఒకరు సెలవులో ఉండడంతో విద్యార్థులకు సరైన విద్య అందడం లేదని వెంటనే ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు విద్యతో పాటు మౌళిక వసతులు కల్పించడానికి కృషి చేయాలని ఇనతి పత్రంలో కోరినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యుడు రామ్ చరణ్, సుందర్ రాజ్,తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌వో డా. కె మల్లిఖార్జున్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ఇన్‌పేషంట్ వార్డ్, ఓపీ, డయాలసిస్ వార్డ్, పాథాలజి లేబరేటరీని తనిఖీచేసి ఇన్‌పేషంట్లు, డయాలసిస్ రోగులతో మాట్లాడారు. వారికి అందిస్తున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు.ఆయన మాట్లాడుతూ హాస్పిటల్‌కు వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని, సమయపాలన పాటించి వైద్యసేవలు అందించాలన్నారు. జాతీయ ఆ రోగ్య కార్యక్రమాలపై వివరణాత్మక సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, అన్ని ఆరోగ్య సూచికలలో 100శాతం లక్ష్యాలను సాధించాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ సుధీర్‌కుమార్, వైద్యులు పాల్గొన్నారు.

# టీచర్లు లేక తెరుచుకోని పాఠశాల!




ఆందోళనలో తల్లిదండ్రులు

**ప్రజాపక్షం/రేగోడ్:** రేగోడు మండల పరిధిలోని చౌదర్పల్లిలో ఉపాధ్యాయులు లేక సోమవారం పాఠశాల తలుపులు తెరుచుకోలేదు. దీంతో విద్యార్థులు ఆరు బయటనే ఆడుకుంటూ గడిపారు. కొందరైతే ఇళ్లకు వెళ్లిపోయారు. గ్రామస్తులు కథనం ప్రకారం వివ రాలిలా ఉన్నాయి.. చౌదర్పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠ శాలకు సోమవారం మధ్యాహ్నం వరకు ఉపాధ్యాయులు రాలేదు. పాఠశాలకు సెలవు ఇచ్చారా అంటూ గ్రామస్తులు ఉన్నత అధికారులను ఫోను ద్వారా సంప్ర దించారు. చౌదర్పల్లి పాఠశాలలో ఉపాధ్యాయులు రాక పోవడంతో రేగోడు ఉన్నత పాఠ శాలకు చెందిన ఉపా ధ్యా యుడ్ని పంపించామని తెలిపారు. మధ్యా హ్నానికి టీచరు రావడంతో 60 మంది విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యా రు. దీంతో గ్రామస్తులు, తల్లిదండ్రులు ఊరట చెందారు.

## కుక్కల బెడద నుంచి కాపాడండి



**ప్రజాపక్షం/రేగోడ్:** మండల పరిధిలోని కొండాపూర్ కుక్కల బెడద నుంచి కాపాడండి అని సోమవారం రేగోడ్ తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో కొండాపూర్ గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు ఇటివలే కొండాపూర్ గ్రామ శివారులో ఓవ్యక్తి మృతదేహన్ని కుక్కలు తిన్నట్లు ఉందని గ్రామంలో కుక్కలతో భయాందోళనకు గురవుతున్నామని గ్రామస్తులు తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అంజేశారు.

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్



**ప్రజాపక్షం/పాపన్నపేట:** ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విద్యార్థుల అభివృద్ధికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ సూచించారు. ఆయన సోమవారం పాపన్నపేట మండల పరిధిలోని అన్నారం, అబ్లాపూర్, బాచారం గ్రామాల పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే మధ్యాహ్న భోజనం నిర్వాహకులు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. వంట పాత్రలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆయన వెంట ఏఎంవో సుదర్శనమూర్తి, మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి, పాపన్నపేట కాంప్లెక్స్ హెచ్ఎం మహేశ్వర్ ఆయా పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## సిద్దిపేట పరీక్షా కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ

**ప్రజాపక్షం/సిద్దిపేటప్రతినిధి :** టిజిపిఎస్సీ గ్రూపు 2 పరీక్ష రెండవ రోజు సోమవారం ప్రశాంతంగా ముగిసింది. సోమవారం పట్టంలోని పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకున్నారు. అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. పట్టణంలోని 37 పరీక్ష కేంద్రాల్లో 13717 అభ్యర్థులను కేటాయించారు. గ్రూపు 2 పరీక్షల సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం అవసరమగు అన్ని ఏర్పాట్లు చేశారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

### యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలన ద్వార అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తారని యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్ పేర్కొన్నారు. డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస పార్టీ జనగామ నియోజకవర్గం ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, స్థానిక తాజా మాజీ జడ్పిటీసీ గిరి కొండల్ రెడ్డిల ఆదేశాలతో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలను అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా అధికారుల, ఇందిరమ్మ కమిటి సభ్యులు సమన్వయంతో సర్వే నిర్వహిస్తున్నట్లు కమలాకర్ తెలిపారు. సోమవారం సిద్దిపేట జిల్లా ధూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా చెట్కూరి కమలాకర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఇదివరకు నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీ వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల కొరకు అర్హులైన లబ్దిదారుల వివరాలను సర్వేయర్లు మొబైల్ యాప్ నమోదు చేసి తీరును పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండ వివరాలను అధికారులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఇంటి స్థలం ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్‌లు పరిశీలించుకొని అవి సరైనవని ధృవీకరించుకున్న తర్వాత యాప్‌లో నమోదు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బందారం సాగర్, సర్వే సిబ్బంది పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటి సభ్యులు సిఎచ్. వెంకటేష్, గొట్టం సాంబ రెడ్డి,పోతన చక్రపాణి, పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, రమేష్, ఉప్పలయ్య,కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల తనిఖీ



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా మిట్టపల్లి తెలంగాణ సోషల్ వేల్ఫేర్ పాఠశాలను రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, సిద్దిపేట నియోజక వర్గం కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరికృష్ణ సోమవారం అకస్మీక తనికీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. హాస్టల్ కిచెన్ షెడ్‌ను పరిశీలించారు. ఉపాధ్యాయులతో కలసి తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి స్టడీ ఆరా తీశారు. భోజనం నాణ్యతను పరిశీలించారు. ఆనంతరం విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సర్కార్ రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులందరికి ఒకే విధమైన ఆహారం అందించాలని సంకల్పంతో కామన్ డైట్‌ను మెనును ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఫిషరిస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, సిద్దిపేట కాంగ్రెస్ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు 40 శాతం డైట్ చార్జీలను పెంచినట్లు తెలిపారు.కాస్మోటక్ చార్జిలు 200శాతం పెంచినట్లు తెలిపారు. దీంతో సంవత్సరానికి 470 కోట్లు ఆదనంగా భరిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థుల భవిష్యత్ బాగు కోసం రేవంత్ సర్కార్ పట్టుదలతో కృషిచేస్తుందన్నారు. అనంతరం రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, సిద్దిపేట కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరికృష్ణను ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమాన్, పిసిసి చేనేత విభాగం చైర్మన్ గూడురి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కలిమోద్దీన్, మార్క సతీష్, దాస అంజయ్య,పూజల గోపికృష్ణ, మంద పాండు, గయాసోద్దీన్, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి , మిద్దే రవి, బిక్షపతి. గుర్రం అంజిరెడ్డి, బొమ్మల యాదగిరి, తప్పెట శంకర్, నరేందర్‌రెడ్డి, చెంది శ్రీనివాస్, రాజిరెడ్డి, అజ్మత్, దుర్గ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులుపాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** ట్రాన్స్‌ఫారం పరిసరాల్లో కరెంట్ వైరు తెగిపడి షాక్ తో గేదె మృతి చెందిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. బాధితుని కథనం ప్రకారం అల్లాదుర్గం గ్రామానికి చెందిన మేకల కాడి మల్లయ్య తన గేదెలను తోలుకొని మేత మేపడానికి అల్లాదుర్గం శివారులోని రేణుక మాత దేవాలయం సమీపంలో మేత మేపి సాయంకాలం తిరిగి వస్తుండగా ట్రాన్స్ఫారం పరిసరాలలో విద్యుత్ వైరు తెగి పడడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధితుడు కన్నీరు మున్నీరయ్యారు. గుడి దగ్గరకు వచ్చే భక్తులు ఎవరూ ఆ సమయంలో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గేదె పాలు అమ్ముకొని జీవిస్తున్న తనకు తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన చెందారు. సుమారు లక్ష విలువ గల గేదె మృతి చెందడంతో ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తనకు న్యాయం చేయమని సంబంధిత అధికారులను విన్నవించిన పట్టించుకోవడంలేదని తనకు తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కోసం వినతి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** గ్రామపంచాయతీ కార్మికులందరికీ ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎ. మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి సోమవారం ఎంపీఓ తిరుపతిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచడంతో పాటు జీఓ నెం 51ని సవరణ చేస్తూ, మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఎన్నో రోజులుగా పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను చెల్లించాలని,వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, గ్రీన్ ఛానెల్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.2వ పీఆర్సీ పరిధిలోకి గ్రామపంచాయతీ కార్మికులను తీసుకువచ్చి జీఓ 60 ప్రకారం కేటగిరిల వారిగా వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. జిపి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు చెల్లించాలని, ఇన్స్ రెన్స్, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కూడ కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సంఘం నాయకులు కిచ్చనోళ్ల

## రమేశ్ ఆశయాలను కొనసాగిస్తాం



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ బాసంగారి రమేశ్‌ను యువ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్రనేత, మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు అన్నారు. బాసంగారి రమేశ్ పదవుల కోసం, ఫ్యాషన్ కోసం రాజకీయాలకు రాలేదని పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం తపించేవారని రాజనర్సు గుర్తు చేశారు. సోమవారం సిద్దిపేట భారత్‌నగర్‌లోని మాజీ చైర్మన్ రమేష్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రాజనర్సు మాట్లాడుతూ సిద్దిపేట మున్సిపల్ చైర్మన్‌గా పట్టణానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. రాజకీయాలకు అతీతంగా సిద్దిపేటలో అన్ని పార్టీల నాయకులు పాల్గొనటం సంతోషం కల్గించిందన్నారు. వివిధ పార్టీల నాయులు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు పాల్గొని పూలు చల్లి శ్రద్ధంజలి ఘటించారు.భాసంగారి రమేశ్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మచ్చ వేణుగోపాల్, పాల సాయిరాం, శివప్ప, కూర బాల్‌రెడ్డి, గ్యాదరి రవికుమార్, జి, శ్రీనివాస్, దూది శ్రీకాంత్‌రెడ్డి, జనార్ధన్, రంగధాంపల్లి శ్రీను, ఆకుల పాండురంగం, వినోద్‌కుమార్, రాజ బాబు. శ్రీకాంత్, బాసంగారి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ చికిత్స కిట్ అందజేత




**ప్రజాపక్షం/గజ్వేల్:** మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ పాఠశాలకు కావలసిన ప్రథమ చికిత్స కిట్ ను సింగాటం వాస్తవ్యులు గున్నాల మధుసూదన్ రెడ్డి పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ విజయరేఖకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, హెచ్ఎం అనురాధ, నాయకులు చెతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, కుర్రే మహిపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, చిట్టాపురం కనక రాజు తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గమ్మ సేవలో అదనపు కలెక్టర్ నగేష్



**ప్రజాపక్షం/పాపన్నపేట:** కోరికలు తీర్చే కొంగు బంగారు తల్లి గా విరాజిల్లు తున్న వనదుర్గ భవాని మాత ను మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ దర్శించుకున్నారు. సోమవారం ఆయన ఏడుపాయల కు చేరుకోగా ఆలయ అర్చకులు వేద పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారినీ దర్శించుకొని ప్రత్యేక అర్చన, పూజలు నిర్వహించారు. విరికి ఆలయ సిబ్బంది ప్రతాప్ రెడ్డి శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు.
శివాలయంలో మైనంపల్లి ప్రత్యేక పూజలు

## హాస్టల్ విద్యార్థులతో హన్మంతరావు

**ప్రజాపక్షం/రామాయంపేట:** మండల పరిదిలోని ప్రగతి దర్మారం గ్రామంలో గల పూరాతన శివాలయంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న బోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి బోజనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలపై శివుడి ఆశీస్సులు ఎల్ల వేళలా ఉండాలని మొక్కులు చెల్లించినట్లు తెలిపారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి మెస్ చార్జీలు పెంచడం సంతోషకరం అన్నారు. పక్కాగా మెను ప్రకారం విద్యార్థులకు బోజన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. రాష్ట్ర సహకార అభివృద్ధి కార్పోరేషన్ చైర్మెన్ బంద్రు శోబారాణి, టీపీసీసీ నాయకులు చౌదరి సుప్రబాత్‌రావు, అల్లాడి వెంకటి, ఎనిశెట్టి అశోక్, శ్రీదర్‌రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

**ప్రజాపక్షం/శివ్వంపేట:** పెండింగ్ బిల్లుల కోసం చలో హైదరాబాద్ నిర్వహించతలపెట్టిన మాజీ సర్పంచులను ముందస్తుగా శివ్వంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం శివ్వంపేట పోలీసులు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# ధనుర్మాసం.. మహావిష్ణువుకు ప్రీతికరం



**ప్రజాపక్షం/గజ్వేల్:** ధనుర్మాసం శ్రీ మహా విష్ణుమూర్తికి అత్యంత ప్రీతికరమని, ఈ పర్వదినాల్లో శ్రీ గోదా దేవి అమ్మవారిని అర్పిస్తే సకల శుభాలు సిద్ధిస్తాయని ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. ప్రసిద్ధ వర్గల్ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య సతీ సమేతులైన శ్రీ స్వామి వారికి విశేష పంచామృతాభిషేకం, అష్టోత్తర సహస్రనామాలతో తులసి, బిల్వ, పుష్ప అర్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. ధనుర్మాసం అత్యంత విశిష్టత కలిగిన మాసమని పేర్కొంటూ తెలుగు సంస్కృతిలో పురాతన కాలం నుండి ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. దైవచింతన, ఆధ్యాత్మిక భావనతో ధనుర్మాస వ్రతం ఆచరిస్తే ఆత్మ పరమాత్మను చేర్చుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళ దీపారాధనతో శ్రీ మహాలక్ష్మి అమ్మవారు కటాక్షిస్తుందని, బ్రహ్మ ముహూర్తంలో పారాయణం చేస్తే దైవానుగ్రహం కలుగుతుందని అన్నారు. ఆధ్యాత్మిక ప్రయోజనాలు కలిగిన ఈ మాసంలో సకల దేవతలు కొలువై ఉంటారని, ఈ పర్వదిన రోజుల్లో పూజిస్తే ఎంతో పుణ్య ఫలం దక్కుతుందని వివరించారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు



### కాంగ్రెస్ నేత జంగం రమేష్ గౌడ్

**ప్రజాపక్షం/గజ్వేల్:** ఇందిరమ్మ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వర్తింప చేస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత జంగం రమేష్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజాపాలనలో భాంగగా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటి సర్వే నిర్వహించి లబ్ధిదారులను గుర్తించనున్నట్లు తెలిపారు. లబ్ధిదారులకు విడతల వారీగా ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు కేటాయించనున్నట్లు అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తుండగా, డిసెంబర్ 28న రైతు కూలీలకు రూ 12 వేల చొప్పున అందించనున్నట్లు స్పష్టం చేశారు. ఐదువేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చారని, అయితే ఏ ఒక్క నిరుపేదకు ఇండ్లు కేటాయించలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే ఇచ్చిన మాట ప్రకారం హామీలు నెరవేస్తుండగా, సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసీ ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నట్లు విమర్శించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధికారి రమేష్, నేతలు జంగం బలరాం గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రశాంతి, లలిత, చంద్రకళ, రాజులు, యూనుస్ పాల్గొన్నారు.

# కళ్ళకల్ శివాలయంలో ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ కళ్ళకల్ గ్రామంలో గల హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో ఉన్న శివాలయంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు, కళ్ళకల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, ఎంపీటీసీ నత్తి లావణ్య ముదిరాజ్ దంపతులు వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ మార్గశిర బహుళ పాడ్యమి సోమవారం ఆరుద్ర నక్షత్రం ధనుర్మాసం మొదటి రోజు అందుచేత ఎంతో విశిష్టతను కలిగిన రోజు, శివుని జన్మనక్షత్రం ఆరుద్ర, ధనుర్మాసం అనేది విష్ణుమూర్తికి చాలా ప్రీతి కరమైన మాసం అని అన్నారు. ఈ మాసంలో చేసినటువంటి దానధర్మాలు, పూజలు ఎంతో అమితమైన ఫలితాన్ని ఇస్తుందని ఉదయాన్నే బ్రహ్మ ముహూర్తంలో గణపతి పూజ, స్వామి వారికి పాలాభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించి, కొబ్బరి కాయలు పళ్ళు నైవేద్యంగా పెట్టి, నూతన వస్త్రలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి జగ్గ ప్రభాకర్ గౌడ్, మద్దూరి నాగరాజ్ గౌడ్, రేషన్ డీలర్ ముత్యం ప్రభాకర్ గుప్తా, ఎర్ర వెంకటేష్, శ్రీనివాస్ గుప్తా, గంగిడి మల్లారెడ్డి, కుమ్మరి శ్రీపాల్, నేతికుంట సత్యం తదితరులు గ్రామస్తులు భక్తులు పాల్గొని స్వామి ఆశీర్వాదం,తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ పట్టణంలోని శ్రీ జ్ఞాన భారతి విద్యాలయం, చైతన్య భారతి విద్యాలయంలో 2003–2004 బ్యాచ్ చెందిన పదవ తరగతి చదివినటు వంటి అప్పటి విద్యార్థిని విద్యార్థులు, అప్పటి ఉపాధ్యాయులు అందరూ కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని వైభవోపేతంగా ఘనంగా జరుపుకున్నారు. అప్పటి పదవ తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు తమకు విద్యాభ్యాసం చేసిన గురువులైన ఉపాధ్యాయులను ఆత్మీయంగా పలకరించి ఆలింగణం చేసుకొని శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకొని తనివి తీర అప్పటి స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ మేరకు నర్సాపూర్ లో శ్రీ జ్ఞాన భారతి, చైతన్య భారతి విద్యాలయంలో చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు తమ గురువులను పూజించి ఘనంగా ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువు ఉపాధ్యాయులు మల్లారెడ్డి, లక్ష్మీనారాయణ, శివ రాజు నాందేవ్ , పృధ్వీరాజ్, తదితరులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభినందన



**ప్రజాపక్షం/గజ్వేల్:**వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయ యూత్ పార్లమెంట్ టీం జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిందని విద్యాలయ ప్రిన్సిపల్ దాసి రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన హర్ష వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. 26వ జాతీయ స్థాయి యూత్ పార్లమెంట్ పోటీలు వచ్చే ఫిబ్రవరి 4, 5 తేదీల్లో నాగపూర్, పూనే రీజియన్లో జారగనున్నట్లు చెప్పారు. కాగా వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయ యూత్ పార్లమెంట్ టీం జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడం పట్ల మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు విద్యార్థులను అభినందించినట్లు ప్రిన్సిపల్ రాజేందర్ తెలిపారు.

## నైపుణ్యత ఉంటే విజయాలు

### హైకోర్టు జడ్జి మాధవిదేవి

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి :** నైపుణ్యత ఉంటే విజయాలు వెతుక్కుంటూ వస్తాయని హైకోర్టు జడ్జి మాధవి అన్నారు. పస్తాపూర్‌లో ని ఎస్వీ కళ్యాణ మండపంలో వికాస సంస్థ ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎక్కడైతే మహిళలు అక్షరాస్యులుగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందుతారో అక్కడ పురోగతి వుంటుందన్నారు. వికాస సంస్థ చైర్మన్ లక్ష్మారెడ్డి సంస్థ చైర్మన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మొదటి దశలో180 మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించి వారికి ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. సంస్థ డైరెక్టర్ శుక్ల వర్ధన్ రెడ్డి, సురేందర్‌రెడ్డి, హనుమంత్ రెడ్డి, కొత్తకాపు శిరీష ,సత్యనారాయణ కోశిరెడ్డి, సుభాష్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, సరేందర్‌రెడ్డి, బాస్కర్ పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**ప్రజాపక్షం /కొండాపూర్ :** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మల్కాపూర్ గ్రామ శివారులోని కిష్టయ్య గూడెం చౌరస్తా వద్ద జరిగింది. వివరాల్లోకి వెళ్లితే సదాశివపేట మండలం నాగస్సాన్ పల్లి గ్రామానికి చెందిన వెండికోల్ రాహుల్ తండ్రి మల్లయ్య, (20) అనే యువకుడు సోమవారం ఉదయం తన ఇంటి నుండి వాహనం నెం టిఎస్15ఈ డి 9828 నెంబర్ గల మోటర్ సైకిల్‌పై తన అక్కను సంగారెడ్డిలో దించి రావడానికి బయలు దేరాడు. మార్గ మధ్యలో కిష్టయ్య గూడెం చౌరస్తా వద్ద 7 గంటల సమయంలో సంగారెడ్డి వైపు నుండి వస్తున్న టీ.ఎస్ 07యు..ఈ 3587 నెంబర్ గల లారీ యొక్క డ్రైవర్ లారీని అజాగ్రత్తగా నడుపుతూ వెనుకల నుండి వచ్చి రాహుల్ నడుపుతున్నా మోటర్ సైకిల్లను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో రాహుల్‌కు తీవ్ర గాయాలు కావడంతో రాహుల్ అక్కడిక్కడే మృతి చెందాడు. రాహుల్ తండ్రి మల్లయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కొండాపూర్ ఎస్సై హరిశంకర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన శివపంచాయతన విగ్రహ ప్రతిష్టాపన

**ప్రజాపక్షం /హత్నూర:** హత్నూర మండలం పల్పనూర్ గ్రామంలోని శ్రీ పార్వతి సహిత రాజరాజేశ్వరస్వామి ఆలయం వద్ద నూతన శివ పంచాయతన విగ్రహ ప్రతిస్టాపన మహోత్సవాలు గత మూడు రోజులుగా అంతరంగా వైభవంగా జరిగాయి. ఈ మహోత్సవానికి ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం చివరి రోజున ఆలయం వద్ద విగ్రహ ప్రతిస్టాపనలతో పాటు ధ్వజస్తంభ ప్రతిస్థాపన అత్యంత భక్తిశ్రద్దల మధ్య నిర్వహించారు. వేద పండితుల మంత్రోచనాలు, జరుగగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాల సందర్బంగా పలువురు విద్యార్తులు చేసిన సాంస్కృతక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.

## సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** పేద ప్రజల సొంత ఇంటి కల నిజం చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకం తీసుకొచ్చారని,పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకురాలు,37వ వార్డు ఇంచార్జ్ బొమ్మల అన్నపూర్ణ యాదగిరి అన్నారు. సోమవారం సిద్దిపేట పట్టణంలోని 37వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి వార్డులోని లబ్దిదారుల వివరాలను,ఆన్‌లైన్‌లో పొందుపరిచే విధానాన్ని పరిశీలించి మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్,ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖల చోరువతో లబ్దిదారులను ఎంపిక చేసి సొంత ఇంటి కల నెరవేరుస్తామని తెలిపారు.

## ఎబిసిడి వర్గీకరణపై తీర్మానం చేయాలి

**ప్రజాపక్షం/కొమురవెల్లి:** అసెంబ్లీ సమావేశంలో ఏబీసీడీ వర్గీకరణపై తీర్మానం చేయాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ అన్నారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఏబీసీడి వర్గీకరణ కోసం మాదిగ, మాదిగ ఉపకులాల సోదరులు ముప్పై సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటం చేశారన్నారు.ఎస్సీలలో అత్యంత వెనుకబడిన పేద ప్రజల స్థితిగతులు చాలా దుర్భరంగా ఉన్నాయన్నారు. ఆర్టికల్ 14 ప్రకారం ఆయా రాష్టాల ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంగా దేశంలోని అన్ని రాష్రాల కంటే ముందు తెలంగాణలో వర్గీకరణ చేసి తర్వాత ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తామని మాయమాటలు చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి పాత రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారన్నారు.గతంలో ఉమ్మడి రాష్ట్రంలో వర్గీకరణ అమలైందని ఎందరో మాదిగ, మాదిగ ఉపకులాలు విద్య, ఉద్యోగ రంగాల్లో ప్రయోజనం పొందారన్నారు.సామాజిక న్యాయం ఆ కాలంలో నేరవేరిందని రాజ్యాంగంలో 341 ఆర్టికల్ వర్గీకరణకు వ్యతిరేకం కాదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు.కులగణన ఆధారంగా మాదిగల వాటా మాదిగలకు, మాదిగ ఉపకులాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు ఆదేశాల మేరకు సోమవారం నల్లబెల్లి గ్రామంలోని ప్రజలు మార్పు కోరుకుని ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వంలో సంక్షేమానికే పెద్ద పీట వేసి కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు, బిర్రు రాజు అన్నారు. మండలంలోని నల్లబెల్లి గ్రామంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు బిర్రు రాజు ఆయన స్వంత నిధులతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, బిఆర్ఎస్ పాలనలో చిద్రమైన గ్రామీణ వ్యవస్థనుపునరుజ్జీవింపజేసేదిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని బాధ్యత కలిగిన పార్టీ కార్యకర్తలు సైతం అందులో బాగస్వాములుగా మారి గ్రామాన సర్వతోమఖాభివృద్ధికి పాడుతున్నామన్నారు. గత ప్రభుత్వం లాగ కేవలం మాటలకే పరిమితం కాకుండా గ్రామాల్లో సమస్యలను పరిష్కరించడంలో చేతల ప్రభుత్వంగా కాంగ్రెస్ ముందుకు పోతున్నదని అన్నారు. రాష్ట్రంలో ఎడాది పాలన పూర్తి చేసుకున్న ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన కీలక హామీలను అమలు చేసే దిశగా పాలన సాగిస్తూనే ప్రజలకు అవసరమై సంక్షేమాన్ని సాగిస్తున్నదని అన్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్, జక్కి గోపాల్, సోసైటి డైరెక్టర్ మల్యాల దేవేందర్, జన్నపురెడ్డి సంపత్‌రెడ్డి, ఎండీ జాఫర్, బిర్రు యాకయ్య, గిరగోని యాదగిరి, దొమకొండ ప్రబాకర్, శ్రీపాద శ్రీను, సోమల్ల కుమార్ ఉన్నారు.

## టీచర్లకు ఇచ్చిన హామీలు విస్మరించారు..

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయినా విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగోటి యాదగిరి, వెంకట్రామి రెడ్డి లు విమర్శించారు. టీచర్లకు ఇచ్చిన హామీలు అమలుచేయాలనీ డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టీచర్ల కు ఇచ్చిన హామీలు నేటికీ నెరవేర్చకపోవడం దారుణమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఉపాధ్యాయులకు హామీ ఇచ్చిన ప్రకారం రెండు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న అన్ని రకాల బిల్లులను సత్వరమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇకనుంచి ఎప్పటి బిల్లులు అప్పుడే చెల్లించాలన్నారు.ఉద్యోగ విరమణ పొందిన వారికి ఇవ్వాల్సిన చెల్లింపులు వెంటనే అందజేయాలని వారు డిమాండ్ చేశారు. జి.ఓ.317 వల్ల స్థానికత కోల్పోయిన అందరిని బేషరతుగా సొంత జిల్లాలకు పంపాలన్నారు. పెండింగులో ఉన్న డి.ఏ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సంగయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో కలిసేందుకు మిశ్రమ స్పందన

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలాన్ని మున్సిపాలిటీగా చేస్తూ ప్రభుత్వం, విలీన గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలతో సోమవారం గ్రామ సభలకు ఆదేశాలు ఇచ్చారు. అయితే గుండ్రపల్లి పంచాయతీ కార్యదర్శి గ్రూప్ టు పరీక్షకు వెళుతున్నందున ఆ ఒక్క గ్రామం మినహా మిగతా గ్రామాల్లో గ్రామసభలు ప్రత్యేక అధికారులుపంచాయతీ కార్యదర్శుల అధ్యక్షతన గ్రామ సభలు ప్రారంభమయ్యాయి. మేజర్ నెక్కొండ పంచాయతీలో మెజారిటీ ప్రజలు మున్సిపాలిటీగా గ్రామ పంచాయతీని అప్ గ్రేడ్ చేయడం సమ్మతమే అంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అలాగే నెక్కొండ తండావాసులు ప్రత్యేక అధికారి తహసిల్దార్ వేముల రాజకుమార్, అధ్యక్షతన గ్రామసభలో గ్రామస్తులు మున్సిపాలిటీ లో కలవడానికి తీర్మానం చేశారు. పత్తిపాక గ్రామ సభ ప్రత్యేక అధికారి యాదగిరి అధ్యక్షతన జరిగింది. గ్రామ సభలో అన్ని రాజకీయ పక్షాలు నేతలు వివిధ శాఖల అధికారుల సమక్షంలో నెక్కొండ మున్సిపాలిటీలో పత్తిపాక గ్రామాన్ని కలవడానికి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. తండాలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంసనరేందర్అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ప్రజలు నెక్కొండ మున్సిపాలిటీలోకలవడానికి గ్రామంలో రెండు వర్గాలు ఏర్పడి కొందరు కలవడానికి సుముఖంగా ఉంటే మరికొందరు వ్యతిరేకించారు. అలాగే అమీన్పేట గ్రామంలో సైతం రెండు వర్గాలుగా విడిపోయి కొందరు అనుకూలంగా మరికొందరు వ్యతిరేకంగా ఉండడంతో టీ కే తండా, అమీన్‌పేట, గ్రామాలలో మరోమారు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. సోమవారం నిర్వహించిన ఐదు గ్రామాల గ్రామ సభలలో నెక్కొండ, నెక్కొండ తండా, పత్తిపాక, మూడు గ్రామాలలో ప్రజలు ఏకగ్రీవంగా మున్సిపాలిటీలో కలవడానికి అనుకూలంగా తీర్మానం చేశారు.

## కాంగ్రెస్ పాలనలోనే పేదల అభివృద్ధి

**ప్రజాపక్షం / వేలేరు :** గడచిన పదేల్లకాలంలో పేదలు నివాసగృహాల ఏర్పాటుకు నోచుకున్న దాఖలాలు లేవని వేలేరు గ్రామమాజీఉపసర్పంచ్ ఎండి సద్దాంహుస్సేన్ అన్నారు.సోమవారం వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి,స్టేషన్‌ఘన్‌పూర్ ఎంఎల్ కడియం శ్రీహరి,వరంగల్ ఎంపి కడియం కావ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.కాంగ్రేస్ పార్టీ మండలనాయకులు ఎండి సద్దాంహుస్సాన్,జోడుముంతల సంపత్. పిన్నింటి తిరుపతిరెడ్డి, జుర్రు సంపత్ తదితరులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుండి గ్రామీ ణ పేదప్రజలు అభివృద్దికి నోచుకున్న దాఖలాలు లేవని గతంలో మాజీమంత్రి కెటిఆర్ వేలేరు మండలంలో జరిగిన బహిరంగ సభలో మండలానికి త్రాగునీటి కోసం 104 కోట్ల రూపాయలు మంజూరు చేస్తానని చెప్పారు ఆనిధులు ఏమయ్యాయో తెలియదు కాని కాంగ్రేస్ పార్టీఅధికారంలోకి వచ్చి అనేకరకాల సంక్షేపథకాలను ప్రవేశపెట్టడమేకాకుండా ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడమే కాకుండా నూతనంగా ఏర్పడిన వేలేరు మండలానికి మండలకార్యాలయాల నిర్మాణం కోసం 1.50 (కోటీ యాభై లక్షలు) రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని అలాగే గ్రామంలో అండర్ డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు స్ట్రీట్‌లైట్ల నిర్మాణాన్ని ఎంఎల్ఎ ద్వారా చేయిస్తామని ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఎవ్వరికి రూపాయి కూడా ఇవ్వవద్దని తెలి పారు. కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు కారం శ్రీనివాస్ రెడ్డి,తిరుపతిరెడ్డి,సద్దాంహుస్సేన్,యూత్ అధ్య క్షుడు రణధీర్‌రెడ్డి, అక్కల ప్రశాంత్ ఉన్నారు.

## దాడులు అవాస్తవం

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధిః** డి.ఎస్పీ సత్యగౌడ్ తో కలిసి గిర్మాపూర్ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల లో ఆర్డీఓ రవీందర్ రెడ్డి విచారణ చేపట్టారు ఈ సందర్భంగా విద్యార్థులు పరస్పరం దాడులు చేసుకన్నారని అనడంలో వాస్తవం లేదని అన్నారు. సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి ,ఆరవ తరగతి విద్యార్థులు పరస్పరం డాడి చేసుకున్నారని వదంతులు వ్యాప్తి చేండంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశాల మేరకు సంగారెడ్డి ఆర్.డిఓ. రవీందర్ రెడి గిర్మాపూర్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఉపాద్యాయులు విద్యార్థులను వేరు వేరు గా విచారణ జరిపించారు. పాఠశాలలో ఏలాంటి దాడి సంఘటనలు జరగలేదని ఆర్డీఓ తెలిపారు. అనవసరంగా లేని పోని వదంతులను వ్యాప్తి చేసి విద్యార్థులను ,విద్యార్థుల తల్లిదండ్రులను ఆభద్రతాబావానికి గురి చేసి వ్యక్తులపై కఠిన చర్యలు తీసకోనున్నట్లు ఆర్డీఓ రవీందర్ రెడ్డి తెలిపారు. వారం రోజులకు ఒకసారి తహసీల్దార్ ,ఎస్సైలు పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని ఆదేశించినట్లు ఆర్డీఓ తెలిపారు. వదంతులను నమ్మొద్దని విద్యార్థులు తల్లిదండ్రులకు ఆర్డీఓ సూచించారు.

## అయ్యప్ప ఆలయానికి స్థలం కేటాయించండి

**ప్రజాపక్షం/కొహెడః** సిద్దిపేట జిల్లా కొహెడ మండల కేంద్రంలోని సాయి బాబా దేవాలయం ప్రక్కన అయ్యప్ప దేవాలయానికి స్థలం కేటాయించాలని అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో కొహెడ తహసీల్దార్ సురేఖకు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు ఖమ్మం రమేష్, ప్రధాన కార్యదర్శి అమ్ముల ఉపేందర్, ఖమ్మం జయరాం, బండ సుమన్, గోగికారి సతీష్, కోనేటి శ్రీనివాస్, రాగుల రాకేష్, కిరణ్, రవి, నరేష్, ప్రసాద్, జగన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## సెల్‌ఫోను, లగేజీకి డబ్బులు వసూలు

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధిః** సంగారెడ్డి ఎమ్మెన్నార్ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఆకిస్మిక తనిఖీ చేసారు. పరీక్షా కేంద్రంలో సెల్ఫోన్ డిపాజిట్ ,లగేజి డిపాజిట్ ల కోసం డబ్బులు వసూలు చేస్తున్నట్లు పిర్యాదులు అందడంతో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్బంగా అభ్యర్థులు సెల్ఫోన్ డిపాజిట్ కొరకు రూ. 50 లు వసూలు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ కు పిర్యాదు చేశారు. లగేజి సెల్ఫోన్‌లో భద్రపరచడానికి ఏలాంటి రుసుములు వసూలు చేయొద్దని సిబ్బందిని కళాశాల యజమాన్యం ను ఆదేశించారు. అభ్యర్థుల నుండి తీసుకున్న డబ్బులు తిరిగి ఇచ్చివేయాలని సూచించారు. గ్రూప్ టు పరీక్ష నిర్వహిస్తున్న కేంద్రాలలో సెల్ఫోన్ డిపాజిట్ కోసం ఏలాంటి డబ్బులు వసూలు చేయొద్దు అను ఒక ప్రకటన విడుదల చేశారు.

## ప్రజావాణికి 58 ఫిర్యాదులు

### కలెక్టర్ క్రాంతి వల్లూరి

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధిః** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాదాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నాడు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 58 పిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తన చాంబర్‌లో ను సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ మాధురి ట్రైనీ కలెక్టర్ మనోజ్, డిఆర్ఓ పద్మజ రాణి ఆర్జీలు స్వీకరించారు. కాగా ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటి కప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

